దశదిశలా ఆవిర్భావ సంబురం


కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు

'సాక్షి' నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని మండల కేంద్రాలు, గ్రామాల్లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర అవతరణ గురించి ప్రజలకు తెలియజేశారు. జై తెలంగాణ అని నినాదాలు చేశారు.

- కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తన నివాసం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. చాకలి ఐలమ్మ, అమరవీరుల స్తూపానికి నివాళి అర్పించారు. బీజేపీ కార్యాలయం వద్ద ఎల్లేని సుధాకర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు అమరవీరుల స్తూపానికి నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమకారులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్టీఆర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జగదీశ్వర్‌రావు, అభిలాష్‌రావు అనుచరులు వేర్వేరుగా తమ పార్టీ కార్యాలయాల వద్ద జెండాలు ఎగురవేశారు.
- కల్వకుర్తిలో క్యాంపు కార్యాలయంపై ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ జనార్దన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.
- అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎంపీ రాములు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, చైర్మన్ సత్యంతో కలిసి జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీఓ కృష్ణ, డీఈఓ కార్యాలయంలో గోవిందరాజులు, ఆర్డీఓ కార్యాలయంలో నాగలక్ష్మి జాతీయ జెండాలను ఎగువేశారు.

- బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీప్‌చారి ఆవిష్కరించారు.
- కోడేరులో శ్రీకాంతాచారి విగ్రహం వద్ద టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘువర్ధన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
- కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ రాజేశ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాంరెడ్డి జెండాను ఎగురవేశారు.


కొల్లాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి


అచ్చంపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీ రాములు


తాడూరు సింగిల్ విండో కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న అధికారులు


బీజేపీ జిల్లా కార్యాలయంలో..


ఈగలపెంటలో.


కల్వకుర్తిలో జెండా ఎగురవేస్తున్న జనార్దన్‌రెడ్డి


ఊర్కొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట


కల్వకుర్తి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు


వెల్దండ తహసీల్దార్ కార్యాలయంలో


చారకొండ తహసీల్దార్ కార్యాలయంలో


పెంట్లవెల్లిలో..


లింగాల మేజర్ గ్రామపంచాయతీ ఎదుట


అమ్రాబాద్ ప్రభుత్వ కళాశాలలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ కొమ్ము మధు


పెద్దకొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద


కోడేరులో శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రఘువర్ధన్‌రెడ్డి

క్లుప్తంగా

ఏరియా ఆస్పత్రికి వైద్యురాలి నియామకం

కొల్లాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యురాలిగా డాక్టర్ కాటం శిరీష నియమితులయ్యారు. శుక్రవారంఆమె ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ సమక్షంలో విధుల్లో చేరారు. ఆమె తండ్రి కాటం జంబులయ్య ప్రస్తుతం ఆస్పత్రి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. శిరీషకు ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కల్వకుర్తి రూరల్: సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ నగర్, గచ్చుబావి కాలనీల్లో పర్యటించారు. కాలనీలోని యువకులు, మహిళలు వృద్ధులతో మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి అండగా ఉంటానని చెప్పారు. ఆయన వెంట కాలనీ వాసులు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

అదనపు సిబ్బందిని పెంచాలి



నాగర్‌కర్నూల్ రూరల్: నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో జీఓ నంబర్ 60ని అమలు చేసి అదనపు సిబ్బందిని పెంచాలని, ప్రభుత్వం ఇటీవల పెంచిన అదనపు వేతనాలను చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం జనరల్ ఆస్పత్రి ఎదుట ఆస్పత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 35 సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నా.. ఇప్పటి వరకు వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం చొరవ చూపడం లేదని విమర్శించారు. ఇద్దరు కాంట్రాక్టర్ల గొడవతో కార్మికులు రూ.16,500 వేతనాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణమ్మ, శాంత, రాధ, బాలమణి, అలివేల, నిరంజన్, గిరి, వెంకటేష్, శేఖర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నర్సాయిపల్లి వాసికి పీహెచ్‌డీ


మదన్‌మోహన్

కోడేరు: మండలంలోని నర్సాయిపల్లికి చెందిన మదన్‌మోహన్ పీహెచ్‌డీ అందుకున్నాడు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఆన్ ఎఫిసియంట్ ఆట్రిబ్యూట్ బేస్డ్ ఎన్క్రిప్షన్ స్కీమ్ ఫర్ సెక్యూర్ ఆక్సెస్ ఇన్‌క్లౌడ్ అనే దానిపై పరిశోధన చేయడంతో జేఎన్‌టీయూ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసినట్లు చెప్పారు. పీహెచ్‌డీ అందుకోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తోటి ఉద్యోగస్తులు అభినందించారు.

నిర్మాణ పనులు పరిశీలన

తాడూరు: మండల కేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మించే మండల పరిషత్ సమావేశ మందిర నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. క్యూరింగ్‌లో రాజీపడకుండా వందేళ్లపాటు ఉండే ఈ సమావేశ భవన నిర్మాణం పకడ్బందీగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట అబ్దుల్లా, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కొల్లాపూర్: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు గ్రూప్–2, గ్రూప్–4 స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మొత్తం 300 మందికి స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. కేవైఎఫ్, సమృద్ధ భారతి ట్రస్టు సహకారంతో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. భరత్‌చంద్ర, శివకృష్ణయాదవ్, భాస్కర్, సత్యనారాయణగౌడ్ తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో వీరనాగమ్మ ఉత్సవాలు



వెల్దండ: మండల పరిధిలోని కొట్రలో శుక్రవారం వీరనాగమ్మ దేవత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన వీరనాగమ్మ ఉత్సవాలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తారు. ప్రత్యేకంగా అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి దేవాలయం వద్ద అమ్మవారికి సమర్పించారు. గౌడకులస్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో నాగేష్‌గౌడ్, నాగరాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాలను బాధ్యతగా నిర్వహించాలి

వెల్దండ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆయా శాఖల అధికారులు బాధ్యతగా నిర్వహించి విజయవంతం చేయాలని తహసీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను మండల స్థాయి అధికారులందరూ పూర్తిగా బాధ్యత వహించాలన్నారు.


వెల్దండలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం


వెల్దండలో పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ 4 కోట్ల ప్రజల అకాంక్ష మేరకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని పేర్కొన్నారు. అనంతరం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మోతిలాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, మధుసూదన్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బస్టాండ్‌లో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజలు 60 ఏళ్ల ఆకాంక్ష నెరవేరిన రోజు అన్నారు. అనంతరం జెండాను ఎగురవేశారు. మిద్దె శాంతయ్య, వెంకట్‌రెడ్డి, రాజు, సాయిరాంరెడ్డి, చెన్నకేశవులు, అశోక్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బాలపీరు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రసూల్, విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణయ్య, రామస్వామి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి


నివాళి అర్పిస్తున్న నాయకులు

పెద్దకొత్తపల్లి: తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. రాష్ట్రం కోసం ఎందరో ప్రాణాలు అర్పించిన అమరువీరుల కుటుంబాలకు సరైన న్యాయం చేయలేదని అన్నారు. నర్సింహ, రాముడు, ఎల్లయ్య, శివశంకర్, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనోత్సవాలు

లింగాల: మండల పరిధిలోని దారారంలో గ్రామ దేవత బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో బైండ్ల గిరి శక్తి పూజల మధ్య శుక్రవారం హోమాలు నిర్వహించారు. ఆరు రోజుల పాటు కొనసాగే ఉత్సవాల్లో అతి ప్రధాన ఘట్టమైన బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ఠ, కుంభపూర్ణాహుతి నిర్వహించారు. బొడ్రాయితో పాటు కోటమైసమ్మ, పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపనలు చేపట్టారు. బొడ్రాయి పండుగను పురస్కరించుకుని గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

కష్టపడితే అధికారం మనదే

కొల్లాపూర్: తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతోందని, యువత కష్టపడితే అధికారం మనదే అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. గురువారం కొల్లాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో యువమోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు మూలె భరత్‌చంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. అదే తరహాలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కూడా యువతనే ప్రధానం కారణం కాబోతున్నారన్నారు. దిలీప్‌చారి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

కల్వకుర్తి రూరల్: దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మతోన్మాదాన్ని అరికట్టడానికి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాలన్నారు. ఈ నెల 5, 6, 7 తేదీల్లో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలన్నారు. దళితుబంధులో అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. కాశన్న, పరశురాములు, జగన్ పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం..

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం, కాంప్లెక్స్ భవనం, మరికల్‌లో బ్రిడ్జి నిర్మాణం, చంద్రబండ తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలు శుక్రవారం చేపట్టారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పెద్దకొత్తపల్లి మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు జొన్నలబొగుడ రిజర్వాయర్ నుంచి బాచారం హైలేవల్ కెనాల్ ద్వార 10వేల ఎకరాలకు సాగునీరు అందించే కాల్వ నిర్మాణం కోసం ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం ఫైల్ ఉందని అన్నారు. సాగునీరు అందని ప్రాంతాలకు అచ్చంపేటకు వెళ్లే డిండి కాల్వ ద్వారా సబ్ కాల్వలు అందజేసి సాగునీటిని అందజేస్తామన్నారు. తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణం కోసం 1.75 కోట్లు, చంద్రబండ తండాలో రూ.16 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి 167 నేషనల్ హైవేతో పాటు సోమశిల, సిద్దేశ్వరం, బ్రిడ్జి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపి మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్‌లోని ప్రభుత్వం భూముల్లో ప్లాట్ల పంపిణీ కోసం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు సూచించారు. నాయినోనిపల్లి మైసమ్మ దేవాలయం వద్ద రూ.3 కోట్లతో చేపట్టిన ఆలయ నిర్మాణం పనులు పూర్తికావొచ్చాయన్నారు. త్వరలో ఆలయం ప్రారంభిస్తామన్నారు. రెండో విడుత గొర్రెల పంపిణీ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. మేకల గౌరమ్మ, ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, ఎంపీటీసీలు శశికళ శివశంకర్, రేణుకానాగరాజు, ప్రతాప్‌రెడ్డి, రాంచంద్రయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సేవలు ప్రశంసనీయం

కల్వకుర్తి: ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరి సేవలు ఎంతో ప్రశంసనీయం అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కల్వకుర్తి ప్రాంతంలో ఉద్యమంలో భాగస్వాములైన వారందని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అమరుల స్తూపానికి నివాళి అర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, సుదర్శన్‌రెడ్డి, ఆనంద్, సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించిన ఉద్యమకారులను శుక్రవారం బీజేపీ నాయకులను పార్టీ కార్యాలయంలో సన్మానించారు. అంతకు ముందు జెండాను ఎగురవేశారు. ఉద్యమంలో భాగంగా 7 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసిన రాఘవేందర్‌గౌడ్‌ను సన్మానించారు. నర్సింహ, కృష్ణయ్యగౌడ్, రాఘవేందర్‌గౌడ్, దుర్గా ప్రసాద్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


వెల్దండలో చెక్కులను అందజేస్తున్న సర్పంచ్

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ భూపతిరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గతంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో పశువుల షెడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సబ్సిడీలో ప్రభుత్వం పశువుల షెడ్లు మంజూరు చేసిందన్నారు. నిరంజన్, విజయ, శాంతి, విజితారెడ్డి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: కల్వకోలుకి చెందిన పెబ్బేటి పార్వతమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.17 వేల చెక్కును సర్పంచ్ ఉజ్వల శుక్రవారం పంపిణీ చేశారు.